ఆదివారం 13 జులై 2025

www.prajapathrika.in


# ప్రజా పత్రిక

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 31 పేజీలు : 4 Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda



ప్రేమిస్తే కచ్చితంగా మారతారు



4

శివ రాజ్‌కుమార్.. 'పెద్ది' లుక్ రిలీజ్

## అడ్రస్ లేని వారికి పదవులిచ్చారు..

**- ఎంపీ రేణుకా చౌదరి**



2 లో

పార్టీలో అంతర్గతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుని స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పదవుల విషయంలో పార్టీలో చాలా అసంతృప్తి ఉందని అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన కార్యకర్తలెవరికీ గుర్తింపు లభించడం లేదని ఆరోపించారు. చుట్టపుచూపుగా వచ్చిన వారికి.. అడ్రస్ లేని వాళ్లకు పదవులు కట్టబెట్టారని ఫైర్ అయ్యారు.

## మీ దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం..

**బీఆర్ఎస్ పై ఎంపీ చామల విమర్శలు**



2 లో

ప్రజలు తమ దోపిడిని మర్చిపోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ మళ్లీ తెరమీదకు తెలంగాణ సెంటిమెంట్ ను తీసుకువస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి మధ్య బనకచర్ల విషయంలో ఏదో లింక్ పెట్టి డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.



# కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు
- రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం నీళ్లు ఆపుతున్నారు
- మేడిగడ్డ కూలిపోయిందంటే మోటార్లు ఎలా నడుస్తున్నాయి?
- కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కేసీఆర్‌కి మంచి పేరు రావద్దని నీటి పంపకాలను ఆపుతున్నారు: హరీశ్‌రావు

కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

"వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం.

మిగతా 2లో

## అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు

**: మంత్రి సంచలన వ్యాఖ్యలు**



2 లో

రేవంత్ రెడ్డి కి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు.

## నేడే ఉజ్జయిని మహంకాళి బోనాలు

- పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి



2 లో

సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర జులై 13 నుండి 15 వరకు ఘనంగా జరగనుంది. ఈ బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి - రేవంత్ రెడ్డి

- వడ్డీల భారం రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకి
- హైదరాబాద్ ఔటర్‌కు అనుబంధంగా రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం
- ఉపాధి అవకాశాలపై దృష్టి - పారిశ్రామిక, సేవల రంగాలకు ప్రణాళికలు సిద్ధం



2 లో

## ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నవ్..



2 లో

**బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెల్లినయ్: టీపీసీ చీఫ్**

కవిత ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదన్నారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెల్లాయో కవిత చెప్పాలన్నారు. కాంగ్రెస్ చేసిన పనిని కవిత తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న కవిత బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు మహేశ్ కుమార్ .

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ కోటా పెంచామన్నారు మహేశ్ కుమార్. 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ చారిత్రాత్మ క నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. ఎవరెన్ని చెప్పినా.. బీసీ కోటా విషయంలో కాంగ్రెస్ చాంపియన్ అని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీ కోటాపై విపక్షాలు కలిసి రావాలన్నారు. బీసీ కోటాపై ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్ల ఘనత మాదే : కోమటిరెడ్డి



2 లో

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ వేయాలి: ఈటల

- పర్మినెంట్ ఉద్యోగుల్లా జీతాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- జీఎస్టీ వసూలు అన్యాయం - ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై అధిక భారం పడుతోందన్న ఈటల
- ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి - ఉద్యోగ భద్రత కల్పించాలని స్పష్టం చేసిన ఈటల
- 20 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేని దుస్థితి - "పిల్లనివ్వడం లేదు" అన్న ఈటల



2 లో

## ఇది పనిచేసే ప్రభుత్వం కాదు..

**వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే..!**


**ప్రచారం తప్ప సేవలు లేవు**

- స్కూటీలు, నగదు, బంగారం హామీలు అన్నీ వాయిదా!
- ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ కార్యకర్తలతో నిండి ఉన్నాయి
- రేషన్ బియ్యం నాణ్యతలేమి, బస్సుల కొరత - సేవల్లో ఘోరం - రాష్ట్ర ప్రభుత్వంపై కవిత ఫైర్



2 లో

## బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?



2 లో

బీసీల విషయంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్. కాంగ్రెస్ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే.

www.prajapathrika.in
ప్రజా పత్రిక
తెలుగు దినపత్రిక



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి - రేవంత్ రెడ్డి

సమాఖ్య విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం చేపట్టిన, చేపడుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం సహకరించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెంది తద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

"రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఆవలివైపున రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు రేవంత్. . ఔటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను ప్రతిపాదించాంమని మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు తెలిపారు.

తెలంగాణ అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా తిరిగి చెల్లింపులు భారంగా మారి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందన్నారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు.. అధిక వడ్డీకి తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు

## : మంత్రి సంచలన వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి కి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. సీఎం పదవిలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దూరదృష్టి, తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోందని, ముఖ్యంగా హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషిని శ్రీధర్ బాబు ప్రశంసించారు.

డిజిటల్ తెలంగాణ మిషన్, రీజనల్ రింగ్ రోడ్ , హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2, మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో ఆయన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. అలాగే రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం పారదర్శకత, సమానత్వం, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించిందని తెలియజేశారు.

# ఇది పనిచేసే ప్రభుత్వం కాదు..



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.

రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మీ దోపిడి 70 ఎంఎంలో చూపిస్తాం.. బీఆర్ఎస్ పై ఎంపీ చామల విమర్శలు




ప్రజలు తమ దోపిడిని మర్చిపోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ మళ్లీ తెరమీదకు తెలంగాణ సెంటిమెంట్ ను తీసుకువస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి మధ్య బనకచర్ల విషయంలో ఏదో లింక్ పెట్టి డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ కోరుతున్నట్లు అసెంబ్లీలో కెమెరాలన్నీ మీ వైపే ఉంచుతామని అయితే అబద్ధాలు చెప్పొద్దని షరతు విధిస్తున్నానన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు దివాళా తీసిందో శాఖల వారీగా చర్చకు సిద్ధం అన్నారు. మీ 10 ఏళ్ల పాలనకు, మా 18 నెలల పాలకు తేడాను న్యాయనిర్ణేతలేనన్నారు. అసెంబ్లీ వాయిదా మేమేస్తామో మీరే వేయిస్తారో ప్రజలు చూస్తారన్నారు. అసెంబ్లీకి చర్చకు రావాలని పిలుస్తుంటే చర్చకు రాకుండా సీఎం రేవంత్ రెడ్డిని దూషిస్తున్నారని మండిపడ్డారు.

**దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం:**

నీటి వాటాల విషయంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ గాడిద పళ్లు తోమారని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక మంది తెలివైన ఉన్నవాళ్లు ఉన్నా వారికి అవకాశం ఇవ్వకుండా కేసీఆర్, హరీశ్ రావు మాత్రమే ఇరిగేషన్ శాఖకు మంత్రులుగా పని చేశారన్నారు. కృష్ణా నీటి వాటాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందెవరు అని నిలదీశారు. ముఖ్యమంత్రి హోదాను అనుభవించిన కేసీఆర్ ప్రజల తీర్పును అంగీకరించి ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రావాలి కదా అని నిలదీశారు. కేసీఆర్ కు ఓపిక లేకపోతే ఎల్పీ హోదాను మిగతా వారికి ఇవ్వొచ్చుకదా అని ప్రశ్నించారు. తన కొడుకుకో అల్లుడికో ఆ అవకాశం ఇచ్చి వారికి ఇంత ప్రవర్తన కూడా నేర్పాలన్నారు. మంత్రులు, సీఎంను, దళిత స్పీకర్ ను అవహేళన చేసి అసెంబ్లీలో రచ్చ రచ్చ చేసి అసెంబ్లీ బయటకు వచ్చి గగ్గోలు చేస్తున్నారన్నారు. మీపదేళ్ల దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం అసెంబ్లీకి రావాలన్నారు.

# 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?

మొదటి పేజీ తరువాయి

షెడ్యూల్-9లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుంది. మీరు పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి?. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో బిల్లు ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?. ఒకవేళ ఆమోదించిన కోర్టులలో నిలబడతాయా?.

కాంగ్రెస్ పార్టీ చేసిన కుల సర్వే తప్పులతడకగా ఉంది. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తుంది. బుర్ర వెంకటేశం నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ గణాంకాలు ఎందుకు బయట పెట్టడం లేదు?. ఎంతమంది బీసీలు ఉన్నారనే లెక్క ముఖ్యం కాదు. బీసీ కులాల్లో ఎంతమందికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందో చెప్పాలి. ఈ వివరాలను దాచిపెట్టడం బీసీలను మోసం చేయడమే అవుతుంది.

వికాస్ కిషన్ వర్సెస్ మహారాష్ట్ర కేసులో రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అయితే దీనికి ట్రిపుల్ టెస్ట్ అవసరమని సుప్రీం వెల్లడించింది. 50% రిజర్వేషన్లకు మించి వద్దని సుప్రీంకోర్టు చెబుతోంది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి అన్యాయం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

# అడ్రస్ లేని వారికి పదవులిచ్చారు.. ఎంపీ రేణుకా చౌదరి హాట్ కామెంట్స్



పార్టీలో అంతర్గతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుని స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పదవుల విషయంలో పార్టీలో చాలా అసంతృప్తి ఉందని అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన కార్యకర్తలెవరికీ గుర్తింపు లభించడం లేదని ఆరోపించారు. చుట్టపుచూపుగా వచ్చిన వారికి.. అడ్రస్ లేని వాళ్లకు పదవులు కట్టబెట్టారని ఫైర్ అయ్యారు. అసలుసిసలైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే మాత్రం తాను ఊరకునేది లేదని రాష్ట్ర అధినాయత్వానికి ఆమె వార్నింగ్ ఇచ్చారు. ఖమ్మం ఇలాఖాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. పార్టీని బలోపేతం చేయకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఖమ్మం జిల్లా ఆడబిడ్డనని.. నన్నపేది ఎవరని ఫైర్ అయ్యారు. పార్టీ పదవుల విషయంలో తనకే అసంతృప్తిగా ఉందని.. ఇక సాధారణ కార్యకర్తలకు ఉండదా అని కామెంట్ చేశారు. స్థానిక ఎన్నికల్లోపు పార్టీలో అసంతృప్తి అన్న మాట వినపడకుండా చేయాలని ఆమె రాష్ట్ర అధినాయకత్వంతో పాటు పార్టీ హైకమాండ్‌కు రేణుక చౌదరి విజ్ఞప్తి చేశారు.


# నేడే ఉజ్జయిని మహంకాళి బోనాలు.. పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సోమవారం రంగం (భవిష్యవాణి) కార్యక్రమంతోపాటు అమ్మవారి అంబారీ (ఏనుగు ఊరేగింపు) కూడా జరగనుంది. లక్షలాది భక్తులు హాజరయ్యే ఈ ఆషాఢ మాస ఉత్సవంలో మహిళలు అమ్మవారికి బోనం (మట్టికుండలో వండిన అన్నం, బెల్లం, పసుపు, కుంకుమతో అలంకరించిన సమర్పణ) అర్పిస్తారు.

ఈ వేడుకలో భారీ రద్దీని నియంత్రించేందుకు ఆలయం చుట్టూ 2 కిమీ మేర ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దాదాపు 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. 70 సీసీటీవీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాట్లు చేసారు. ప్రతీ ఏటా ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి ఇసుకవేస్తే రాలనంత మంది భక్తులు హాజరవుతారు.

# హిందీ భాష పెద్దమ్మ ఎలా అవుతుంది? పవన్‌పై ప్రముఖ రచయిత ఫైర్



జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ హిందీ పెద్దమ్మ లాంటిదని, తెలుగు తల్లి లాంటిది అంటున్నాడని మరి ఇంగ్లీష్ పెద్ద పెద్దమ్మనా? అని ప్రశ్నించారు. అలా అనుకుంటే 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భాష తెలుగు భాష అని కేవలం 700 సంవత్సరాల చరిత్ర గల భాష హిందీ అని అన్నారు. ముందు పుట్టింది తెలుగు భాషనా, హిందీ భాషనా అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ లాంటి వాళ్లు కేవలం రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఇలా చేస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ తెలుగు వాడు అయ్యుండి ఒక భాషను రుద్దే ప్రయత్నం చేయడానికి కనీసం చరిత్ర అయినా తెలుసుకుని ఉండాలన్నారు.

అంతే కాకుండా రాధాకృష్ణ కొత్త పలుకుల పేరిట రాసిన వ్యాసం లో హెడ్డింగ్ బీఆర్ఎస్ ను రాజకీయంగా విమర్శించినట్లుగా పెట్టి, లోపల తెలంగాణ అస్థిత్వాన్ని అస్థిరపరిచే రాతలు రాశాడన్నారు. చంద్రబాబు చెప్పుచేతల్లో ఉండే పత్రికలు, నాయకులు ఆ దిశగా పావులు కదుపుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ, ఆంధ్ర అనే భావన లేకుండా అందరు సంతోషంగా ఉన్నారంటూ కొత్తపలుకులో రాశారని, తెలంగాణ, ఆంధ్ర భావన లేకుండా సంతోషంగా ఉన్నది కేవలం రాధాకృష్ణ, రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు మాత్రమే అని ఎద్దేవా చేశారు.

ఇప్పుడిప్పుడే ప్రభుత్వం వచ్చింది ఎందుకు మాట్లాడాలి అని మౌనంగా ఉంటే మన లోగోలో కాకతీయ తోరణం మాయమైందని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయమైందని మండిపడ్డారు. భారత దేశ చిత్రపటంలో తెలంగాణ పటమే తీసేశారని వ్యాఖ్యానించారు. ఇవన్నీ ఏదో అనుకోకుండా జరిగిన ఘటనలు కావని, చాలా పక్కా ఆలోచనలతో కుట్ర పూరితంగా చేసినవే అని అన్నారు. తెలంగాణ వచ్చింది ఇంకెక్కడి తెలంగాణ వాదం అని సమైఖ్య వాదులు అనుకుంటే పొరపాటు అవుతుందన్నారు. తెలంగాణ ప్రాంతీయ అస్థిత్వం మీదనే రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఈ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

# కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

# కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్ల ఘనత మాదే : కోమటిరెడ్డి



పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు.

నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

ఉచిత బస్సు వల్ల ప్రతి ఒక్కరు హైదరాబాద్ వెళ్తుండటంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్ లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

# ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నవ్.. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెళ్లినయ్: టీపీసీసీ చీఫ్

కవిత ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదన్నారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెళ్లాయో కవిత చెప్పాలన్నారు. కాంగ్రెస్ చేసిన పనిని కవిత తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న కవిత బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు మహేశ్ కుమార్ .

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ కోటా పెంచామన్నారు మహేశ్ కుమార్. 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ చారిత్రాత్మ క నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. ఎవరెన్ని చెప్పినా.. బీసీ కోటా విషయంలో కాంగ్రెస్ చాంపియన్ అని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీ కోటాపై విపక్షాలు కలిసి రావాలన్నారు. బీసీ కోటాపై ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో చ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు మహేశ్ కుమార్.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టం--2018కి సవరణలు చేయాలని, త్వరలోనే ఆర్డినెన్స్? జారీ చేయాలని నిర్ణయించింది. సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు మండలం యూనిట్ గా.. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్ గా.. జెడ్పీ చైర్?పర్సన్లకు రాష్ట్రం యూనిట్ గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ వేయాలి: ఈటల



పర్మినెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ రకంగా కమిటీలు వేశారో ఆదే రకంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి వర్గ ఉపసంఘం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో పర్మినెంట్ ఉద్యోగులు ఎంత మంది ఉన్నారో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా అంతే మంది ఉన్నారని.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేయకపోతే కొన్ని శాఖలు పూర్తిగా పని చేయని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. శనివారం ఇందిరాపార్క్ దర్నాచౌక్ లో చేపట్టిన తెలంగాణ ఔట్ సోర్స్ ఉద్యోగుల మహా ధర్నాకు ఈటల సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సర్వీస్ సెక్టార్ కు జీఎస్టీ అన్యాయం:

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసమే శనివారం శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడెక్కారని వీరికి ఈపీఎఫ్, పీఎఫ్ తో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు సర్వీస్ సెక్టార్ కింద వస్తాయని సర్వీస్ సెక్టార్ కింద పని చేసే ఉద్యోగులకు సర్వీస్ ట్యాక్స్ వసూలు చేయడం అన్యాయం అన్నారు. ప్రైవేట్ సెక్టార్ విషయం ఎలా ఉన్నా ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్ ఎజెన్సీ జీఎస్టీ రద్దుకు పార్టీలకు అతీతంగా కృషి చేస్తానన్నారు. ఈ జీఎస్టీ విషయంలో తప్పకుండా ప్రస్తావిస్తానని నేను ఏ పార్టీలో ఉన్నాననే అంశంతో సంబంధం లేకుండా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తానన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నూటికి నూరు శాతం ఏజెన్సీల వ్యవస్థ పోవాలని దీనిపై తాను గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలోనే నేను ఈ ప్రతిపాదన పెట్టానని కానీ మధ్యలో ఈ కథ ఏందని తేసేయించారని చెప్పారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఏ రకంగా మొదటి వారంలో జీతాలు వస్తున్నాయో ఆ రకంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని, రెన్యువల్స్ ఆటోమెటిక్ గా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

పిల్లనివ్వడం లేదు:సోర్సింగ్ ఉద్యోగులలో చాలా మంది 20 ఏళ్లకు పైగా ఆయా శాఖలలో పని చేస్తున్నారని వారిని పర్మినెంట్ ఉద్యోగులు వచ్చారనే కారణంతో ఉద్యోగాలలో నుంచి తీసేస్తే వారంతా ఇంటిబాట పట్టడం తప్ప మరో గత్యంతరం లేదన్నారు. వీళ్లకు వేతనంతో కూడిన సెలవులు, పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు లేవని పెళ్లి చేసుకుందామంటే పిల్లను ఇచ్చే పరిస్థితి లేదని ఈటల అన్నారు. ఓ వైపు కుటుంబం పోషణకు భారం పెరిగిపోతుంటే మరో వైపు కొన్ని శాఖలు మాత్రం గ్రాండ్ ఇస్తే తప్ప ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సమయపాలన లేదని ఆఫీసులలోని చిన్న స్థాయి నుంచిపై స్థాయి పర్మినెంట్ ఉద్యోగులందరికీ వీరి పట్ల చిన్నచూపు ఉంటోందని వాళ్లు చేయాల్సిన పనులు కూడా వీళ్లచేతనే చేయిస్తున్నారన్నారు. శనివారం తాపీ మేస్త్రీకి రోజుకు రూ .1500, పారకాడికి రూ. 1200 కూలి ఉంటే పీహెచ్ డీ చదివిన వారికి రూ. 1500 జీతం ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి శ్రమశక్తిని తాను కించపరచడం లేదన్నారు.

www.prajapathrika.in
ప్రజా పత్రిక
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 జులై 2025

## సుజాతనగర్ మండలంలో నూతన దంపతులకు వస్త్రాలు పంపిణీ చేసిన వనమా రాఘవ



భద్రాద్రి కొత్తగూడెం ,12 జూలై (ప్రజా పత్రిక): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ శనివారం రోజున సుజాతనగర్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి నూతనంగా వివాహమైన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబాలను మర్యాదపూర్వకంగా కలుసుకుని పట్టు వస్త్రాలను అందించారు. సర్వారం గ్రామపంచాయతీ సర్పంచ్ శారద కుమారుడు నూతన దంపతులను వనమా రాఘవ ఆశీర్వదించారు. అలాగే, సర్వారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు జరుపుల కుమార్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి, వస్త్రాలు అందించారు. సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబాన్ని కూడా ఆశీర్వదిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పాల్వంచ మహిళా అధ్యక్షురాలు మంజుల, కొత్తగూడెం కౌన్సిలర్ అంబుల వేణు, సర్పంచ్ బానోతు లక్ష్మణ్, నున్న వెంకన్న, మామిడాల సాంబశివరావు, గాజుల కృష్ణ, ఆవాల కార్తీక్, కత్తి బాలకృష్ణ, బూరుగు ఇస్తారయ్య, మాసిన శ్రీకాంత్, గరిక వెంకటనారాయణ, బాలాజీ నాయక్, భీముడు కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుల శ్రీధర్, హైమత్, శ్యాంసుందర్ రెడ్డి, ఉబనపల్లి ప్రసాద్, చిట్లూరు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నూతన దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న వనమా రాఘవ , వారి కొత్త జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.

## కనీస వేతనాలసలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ని సన్మానించిన ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం ,12 జూలై (ప్రజా పత్రిక): కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా పనిచేస్తున్న జనక్ ప్రసాద్ కి పదవిలోకి వచ్చిన ఒక్క సంవత్సరం పూర్తైన సందర్భంగా, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు గుడివాడ శ్రీనివాస్ మరియు ఉదయ్ శంకర్ ఆయనను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, " జనక్ ప్రసాద్ ఓ సీనియర్ కార్మిక నాయకుడు. ఆయన్ను చైర్మన్ పదవిలో నియమించడం వలన కార్మికుల హక్కులకు మరింత బలం చేకూరుతుంది. కార్మిక వర్గానికి ఇది మంచి శుభ పరిణామం" అని అభిప్రాయపడ్డారు. చాలా రోజుల తర్వాత సమావేశమైన నేతలు పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, స్నేహపూర్వకంగా ముచ్చటించారు. కార్యక్రమం సాదాసీదాగా, కానీ గౌరవపూర్వకంగా జరిగింది.

## ఏజెన్సీ ప్రాంతాల్లో జీవో నెం. 3 పునరుద్ధరణ, ప్రత్యేక డీఎస్సీ నిర్వహణకు డిమాండ్

### ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట "ఏజెన్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల భారీ నిరసన

ఉట్నూర్,12 జూలై (ప్రజా పత్రిక): ఉట్నూర్ లోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట "ఏజెన్సీ సాధన కమిటీ" ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత, విద్యార్థుల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి . ఈ నిరసనలో గత 12 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం, గిరిజనుల నియామకాల్లో తటస్థత కోల్పోవడం, జీవో నెం. 3 అమలుపై ప్రభుత్వ మౌనం వంటి అంశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ముఖ్య డిమాండ్లు: 1. జీవో నెం. 3 (2000) ని తక్షణమే పునరుద్ధరించాలి. 2. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా డీఎస్సీ నిర్వహించాలి. 3. 2012 నుండి ఇప్పటివరకు ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం వల్ల వేలాది గిరిజన నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు %-% వెంటనే 29 శాఖల్లో ఉన్న ఖాళీలను ప్రకటించాలి. 4. 100% రిజర్వేషన్తో స్థానిక ట్రైబల్ తోనే నియామకాలు చేపట్టాలి. ఏజెన్సీ సాధన కమిటీ నాయకులు సోమేశ్, కిషోర్, దీపక్ మాట్లాడుతూ: రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, ఆర్టికల్ 244 ప్రకారం గిరిజనులకు ప్రత్యేక హక్కులు కలవు. వాటిని పాలకులు అమలు చేయకపోతే మేము మరింత ఉగ్రంగా ఉద్యమం సాగిస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఐటీడీఏల ఎదుట నిరసనలు విస్తరిస్తాం." ఈ నిరసనలో అనేకమంది విద్యార్థులు, యువత, సంఘాల నాయకులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## తేళ్ల వెంకటేశ్వర్లు దశాదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొణిజెర్ల ఎస్ ఐ పుష్పాల రామారావు



కారేపల్లి,12 జూలై (ప్రజా పత్రిక): సింగరేణి మండల పరిధిలో గేట్ కారేపల్లి పంచాయతీలో గల తేళ్ల శ్రీనివాస్ రావు ప్రముఖ విలేఖరి గారి తండ్రి గారైన తేళ్ల వెంకటేశ్వర్లు దశాదిన కార్యక్రమానికి హాజరు అయి తేళ్ల వెంకటేశ్వర్లు గారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పుష్పాల రామారావు గారు, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమశంకర్ గారు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు), మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్లా రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీకా కోసం 20 కి.మీ.నడిచిన వృద్ధురాలు



కుక్కకాటుకు గురైన 92 ఏళ్ల వృద్ధురాలు రేబిస్ టీకా కోసం 20 కిలోమీటర్లు నడిచారు. ఒడిశాలో ఈ దయనీయ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఆ రాష్ట్రంలో ప్రైవేటు వాహనాల డ్రైవర్లు రెండు రోజులుగా సమ్మె బాట పట్టడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సమ్మె నువాపడ జిల్లా సీనాపల్లి సమితి శికబాహల్ గ్రామానికి చెందిన మంగల్‌బారి మోహరా(92)కు శాపంగా మారింది. ఇటీవల ఆమెను కుక్క కరవడంతో సీనాపల్లి సీహెచ్‌సీలో చికిత్స తీసుకున్నారు. బుధవారం టీకా వేయించుకోవాల్సి ఉంది. సమ్మె కారణంగా ఏ వాహనమూ లేకపోవడంతో తన ఊరి నుంచి 10 కి.మీ. దూరంలోని సీనాపల్లికి కాలినడకన వెళ్లారు. టీకా వేయించుకున్నాక మళ్లీ నడిచే ఇంటికి చేరుకున్నారు.

## కేసీఆర్ కృషి ఫలించింది : హరీష్ రావు



హైదరాబాద్ ,12 జూలై (ప్రజా పత్రిక): ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ శ్రీకారం చుట్టిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నేత హరీష్ రావు. నాడు ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎండిపోయిన తెలంగాణ పొలాలను పచ్చగా మార్చాలని సంకల్పించిన తెలంగాణ సాధకుడు, రైతుబంధు కేసీఆర్ కల సాకారం అయ్యిందని హర్షం వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ హయాంలో గోదావరి నదీ జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేస్తూ చేపట్టిన సీతారామ ప్రాజెక్టు గొప్పతనం ఇప్పుడు తెలిసి వస్తుందని అన్నారు.

సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, నీళ్ళు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు, రైతుల డిమాండ్ కు తలొగ్గి కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు సీతారామ ప్రాజెక్టు మోటార్లను ఆన్ చేసిందన్నారు. అలాగే కన్నెపల్లి పంప్ హౌసులు కూడా ఆన్ చేసి రైతులకు నీరివ్వాలని హరీష్ రావు డిమాండ్ చేసారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ విజయం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ,12 జూలై (ప్రజా పత్రిక): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విజయమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రిజర్వేషన్ ఫలాలను బీసీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ.. కాంగ్రెస్ బీసీ నేతలు శనివారం ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో కులగణన చాలా పకడ్బందీగా చేశాం. ఇది దేశానికే ఉత్తమ మోడల్. ప్రజలు స్వచ్ఛందంగా కులగణనకు వివరాలు వెల్లడించారు. ఈ సమాచారాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసి భద్రపరిచాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు" అని తెలిపారు.

## సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ - 2025-26




భద్రాద్రి కొత్తగూడెం ,12 జూలై (ప్రజా పత్రిక): చుంచుపల్లి మండలంలోని ధన్ బాద్ పంచాయతిలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో శనివారం "ఇన్వెస్టిచర్ సెరిమనీ– 2025–26"ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా II టౌన్ సీఐ డి. ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా 2025–26 విద్యా సంవత్సరానికి గాను పలు బాధ్యతలకై ఎన్నికైన విద్యార్థుల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ ప్యూపిల్ లీడర్లు (బోయ్, గర్ల్) క్లబ్ జనరల్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీలు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు – గ్రీన్, రెడ్, బ్లూ, యెల్లో హౌస్ గ్రూప్ క్యాప్టెన్లు, ముఖ్య అతిథి డి. ప్రతాప్ వీరందరితో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు నాయకులు కాబట్టి ఇతరులకు ఆదర్శంగా ఉండాలి. సమయపాలన, క్రమశిక్షణతో పాఠశాలలో మాత్రమే కాకుండా జీవితంలోను ముందడుగు వేయగలరు" అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల హాజరును అభినందించిన ఆయన, తమ పిల్లల విద్యాభివృద్ధికి వారు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జెరోమియాస్, బ్రదర్ దయాబాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న.




చెన్నారావుపేట, 12 జులై (ప్రజా పత్రిక): రైతాంగ ఉద్యమాలు నర్సంపేట ఎమ్మెల్యే 25 సంవత్సరాలు ఏకధాటిగా పాలించిన ఏకైక కమ్యూనిస్టు నాయకుడు ఓంకార్ పాత్ర అనే అంశంపై జరుగుతున్న రాష్ట్ర సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముందు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్ననాటి నుండే ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆయనతో అడుగులు వేస్తూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక ఆయుధంలా తన నోటి నుండి జాలువారే పాటలను సైతం ప్రజలకు అంకితం చేసినందుకు ఆనాడు నాకు ఓంకార్ రాష్ట్ర ఐక్య ప్రజానాట్యమండలి కళాకారుడిగా గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు తనకు జోహార్లు అర్పిస్తూనాన్నని, అప్పుడే కాదు ఇప్పుడు కూడా ఓంకార్ తన పాటల్లో తన మాటల్లో ప్రజల హృదయాల్లో ఎప్పుడు చిరస్మరణీయంగా ఉంటాడని ఆశించడం జరుగుతుందన్నారు.కమ్యూనిస్టు ఉద్యమంలో ఓంకార్ ఒక ఆయుధం లాంటివాడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడే ఏ ముఖ్యమంత్రి అయిన ఓంకార్ మాట్లాడితే తిరుగు చెప్పని ఏకైక నాయకుడు అసెంబ్లీ టైగర్ గా పేరొందిన వ్యక్తి అని ఆయన కొనియాడారు.కన్నం వెంకన్న దళిత కుటుంబంలో పుట్టిన ఆయన ఆశయాలు ఎప్పుడు నిరుపేదలవైపై చూపుతూ తనదైన శైలిలో పాడిన పాటలు ఓంకార్ ఎంతో వినయంగా వినేవాడని ఆయన అభిప్రాయపడ్డాడు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎఫ్ నాయకులు ములుగు భూపాల్ పల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా సిద్దేన రమేష్



చెన్నరావుపెట, 12 జులై (ప్రజా పత్రిక): కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా సిద్దేన రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు, తాను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గ, అమీనాబాద్ సర్పంచ్ గ సేవలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై నమ్మకం తో మండల పార్టీ అధ్యక్షుడి గా సహకరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారికి, మండల పార్టీ నాయకులకు, మాజీ ప్రతినిధులకు యువజన నాయకులకు మహిళా నాయకులకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

ప్రజా పత్రిక
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 జులై 2025

# సినిమా న్యూస్

## ప్రేమిస్తే కచ్చితంగా మారతారు: రష్మిక




వరుస సినిమాలతో అలరిస్తున్నారు నేషనల్ క్రష్ రష్మిక . ఆమె నటించిన 'యానిమల్' ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో.. అదే స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. తాజాగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు ఆ సినిమాలో హీరో పాత్ర లాంటి వ్యక్తితో డేటింగ్ చేయడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఇదే ఇంటర్వ్యూలో ఆమె ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా పంచుకున్నారు.

నిజ జీవితంలో 'యానిమల్'లో హీరో పాత్ర స్వభావం ఉన్న వ్యక్తితో మీరు డేటింగ్ చేస్తారా? అతడిలో మార్పు తీసుకురాగలరా? అని అడిగిన ప్రశ్నకు రష్మిక ఆసక్తికర సమాధానమిచ్చారు. "మనం ఎవరినైనా ప్రేమిస్తే.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే.. మార్పు కచ్చితంగా జరుగుతుందని నేను నమ్ముతాను. ఎందుకంటే భాగస్వామితో కలిసి ఉంటున్నప్పుడు వారితో కలిసి జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు ఇద్దరి వ్యక్తిత్వాల్లో మార్పు వస్తుంది. ఒకరికి ఒకరు అభిప్రాయాలు పంచుకుంటారు. ఇష్టాయిష్టాలు తెలుసుకుంటారు. ఒకరి కోసం ఒకరు మారతారు. మీ ప్రాణ స్నేహితుడితో కాని, మీ భాగస్వామితోనే కాని కొంతకాలం కలిసి ప్రయాణించాక.. అకస్మాత్తుగా పాత రోజులను గుర్తుచేసుకుంటే వారి కోసం మీరు ఎంతలా మారారో అర్థమవుతుంది. ఆ మార్పునకు ఒక్కోసారి మీరే ఆశ్చర్యపోతారు" అని చెప్పారు. తాను అర్థంచేసుకునే భాగస్వామి గురించి మాత్రమే మాట్లాడినట్లు తెలిపారు.

## గౌర్నాయుడుగా శివ రాజ్‌కుమార్..
## 'పెద్ది' లుక్ రిలీజ్


రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పెద్ది' . ఈ సినిమాలో కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తోన్న విషయం తెలిసిందే. శనివారం శివన్న పుట్టినరోజును పురస్కరించుకొని చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఇందులో ఆయన లుక్‌ను రివీల్ చేసింది. గౌర్నాయుడు పాత్రలో ఆయన కనిపించనున్నారని చెప్పింది. లుక్‌ని బట్టి చూస్తే గ్రామపెద్ద తరహా పాత్రలో ఆయన కనిపించనున్నారనిపిస్తుంది. "హ్యాపీ బర్త్‌డే డియర్ శివన్న. మీలాంటి లెజండరీ, సానుకూల దృక్పథం కలిగిన గొప్ప వ్యక్తితో కలిసి వర్క్ చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నా. సెట్‌లో మీరు ఉన్నారంటే ఎంతో స్ఫూర్తినిస్తుంది. మీరు ఎల్లప్పుడూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా" అని బుచ్చిబాబు పోస్ట్ పెట్టారు.




## ఇకపై రొమాంటిక్ సినిమాలు చేయను: ఆర్.మాధవన్



తాజాగా 'ఆప్ జైసా కోయి' అనే రొమాంటిక్ కామెడీ సినిమాతో ప్రేక్షకులను పలకరించారు నటుడు ఆర్.మాధవన్ . ఫాతిమా సనా షేక్‌తో కలిసి ఆయన నటించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో 55ఏళ్ల వయసు ఉన్న ఆయన తన కన్నా ఏజ్ తక్కువగా ఉన్న నటితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం వల్ల వార్తల్లో నిలిచారు. అయితే, తాజాగా మాధవన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాశంగా మారాయి. ఇకపై తాను రొమాంటిక్ సినిమాల్లో నటించబోనని స్పష్టంచేశారు."ఆప్ జైసా కోయి' సినిమాను ప్రారంభించినప్పుడు నేను రొమాంటిక్ సినిమాల్లో నటించగలను అనే భావనలో ఉన్నాను. అందుకే ఈ వయసులోనూ ఆ కథను అంగీకరించాను. ఇప్పుడు నా ఏజ్‌కు తగిన సినిమాలనే ఎంచుకోవాలని అనుకుంటున్నాను. ఇకపై రొమాంటిక్ సినిమాలను పూర్తిగా వదిలేస్తానేమో.. చివరి అవకాశంగా ఇలాంటి చిత్రంలో నటించాను" అని అన్నారు. ఇండస్ట్రీలోని రొమాంటిక్ హీరోల్లో ఒకరైన మాధవన్ ఇలాంటి కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.భాషతో సంబంధం లేకుండా సూపర్ హిట్ సినిమాలతో అలరిస్తున్నారు మాధవన్. ఆయన నటించిన 'సఖి' వంటి సినిమాల్లోని పాటలు నేటికీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. కొన్నిరోజులుగా వైవిధ్యమైన పాత్రలకు చిరునామాగా మారుతున్నారు ఇటీవల వచ్చిన 'షైతాన్' మూవీలో ప్రతినాయకుడిగానూ నటించి మెప్పించారు. ఇక 'ఆప్ జైసా కోయి' విషయానికొస్తే.. కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న అందుబాటులోకి వచ్చింది. సామాజిక మాధ్యమాల ద్వారా 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడిన 30 ఏళ్ల మహిళ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.



## పుష్పలో రష్మిక మాదిరి స్ట్రాంగ్ క్యారెక్టర్ కావాలి..

కన్నడ నుంచి టాలీవుడ్‌కి అందాల భామలు వరుసగా ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. సౌందర్య తర్వాత ఆ ట్రెండ్ తగ్గలేదు. నటనతో, గ్లామర్‌తో ఆకట్టుకుంటూ ఇక్కడ తమ సత్తా చాటుతున్నారు. రష్మిక మందన్న ఈ తరహాలో ముందంజలో ఉండగా, పలు కొత్త హీరోయిలు కూడా టాలీవుడ్‌కి అడుగుపెడుతున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా సినిమాలు వస్తుండటంతో, ఆ చిత్రాల్లో నటించిన హీరోయిన్లకు మిగతా భాషల నుంచి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా 'కాంతార' ద్వారా సప్తమీ గౌడ తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది.

అయితే 'కాంతార' లాంటి హిట్ అందుకున్న తర్వాత ఏ హీరోయిన్ అయినా వరుస సినిమాలతో ధూసుకుపోతారు కానీ.. సప్తమీ మాత్రం 'కాంతార' తర్వాత ఎక్కువ సినిమాల్లో కనిపించలేదు. అయితే దీనికి స్పష్టమైన కారణం ఉన్నట్లు చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ' 'కాంతార' తర్వాత అదే తరహా పాత్రలు నా ముందుకు వచ్చాయి. రొటీన్‌గా అవే పాత్రలు చేయడం ఇష్టం లేక మంచి పాత్రల కోసం వెయిట్ చేశాను. ముక్కు పుడకలు పెట్టుకోవడం.. గ్రామీణ యువతిగా కనిపించడం.. డైలాగ్స్ లేకపోవడం, సినిమాలో క్యారెక్టర్ సరిగా లేకపోవడం వల్ల నేను సినిమాలు ఒప్పుకోలేదు. మంచి పాత్రల కోసం వెయిట్ చేయడం వల్ల ఎక్కువ సినిమాల్లో నటించలేకపోయాను. మిగతా హీరోయిన్లతో నాకు స్క్రీన్ స్పేస్ లేదు.. ప్రజంట్ తెలుగులో మరో రెండు సినిమాల్లో నటిస్తున్నాను. మరిన్ని అవకాశాలు వస్తాయని నమ్ముతున్న. పుష్ప మూవీలో రష్మిక మందన్నకు దక్కిన రోల్స్ వస్తే బాగుంటుందని వెయిట్ చేస్తున్నా' అని చెప్పారు.